VISALAANDHRA VIJAYAWADA—Phone No. 318

రిజిష్టర్డు నెం. 6097. 8 పేజీలు : 2 అణాలు

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ ఆదివారం; ఫిబ్రవరి 7; 1954 ★ సంచిక 321

అయిదు అగ్రరాజ్యాల సమావేశంపై సోమవారం రహస్య చర్చలు

బెర్లిన్, ఫిబ్రవరి 5

[illegible] అయిదు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు [illegible] ప్రతిపాదనలు గురించి తిరిగి చర్చించడానికి బెర్లిన్‌లో సమావేశం జరపడానికి నేడు నిశ్చయించారు. సోవియటు, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు దేశాల తరఫున వచ్చిన ప్రతినిధులు పాల్గొనాలని కూడా నిర్ణయించారు.

ఆంధ్రులకు మా ధన్యవాదాలు

మాకు మీ తరఫున భాగ్యం లభించి కొలిరోజులు మాత్రమే అయినప్పటికీ, మీ ఆదరాభిమానములు పొందుచున్నందులకు కృతజ్ఞులమైనాము. ది 7-2-54 వ తేదీ సాయంత్రం 3 ఆటలకు విజయవాడ మారుతీ సినిమాహాలులో మీ సేవకొరకు ఎదురు చూస్తుంటాము

అజంతా సిగరెట్లు

ఉత్పత్తిదారులు:
ది హిందూ టుబాకో & సిగరెట్ కంపెనీ లిమిటెడ్, హైద్రాబాద్

మార్చి 5 వ తేదీన ఆంధ్ర శాసనసభలో బడ్జెటు ప్రతిపాదన

బడ్జెటు సమావేశ కార్యక్రమంపై అధికార ప్రకటన

మార్చి 29 న అప్రోప్రియేషన్ బిల్లు పై వోటింగు

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, ఫిబ్రవరి 6

ఆంధ్ర ప్రభుత్వం 1954-55 సంవత్సరపు బడ్జెటును మార్చి 5 వ తేదీన ఆంధ్ర శాసనసభలో ప్రవేశపెడతారు. బడ్జెటు సమావేశ కార్యక్రమాన్ని శాసనసభ కార్యదర్శి శ్రీ చౌదరిగారు నిన్నటిరోజున సభ్యులందరికీ పంపించారు.

ఆ కార్యక్రమానుసారం నూతన మంత్రివర్గం బాపట్ల బడ్జెటును ఆర్థికమంత్రి మార్చి 5వ తేదీన ప్రతిపాదిస్తున్నారు. దానిపై సాధారణచర్చ మార్చి 9 వ తేదీ నుండి 11 వరకూ జరుగుతుంది.

బడ్జెటుపై కోతతీర్మానాలు వగైరాలుంటే వాటిని ప్రవేశపెట్టడానికి గడువు మార్చి 12 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది.

1954-55 బడ్జెటు డిమాండులపై వోటింగు మార్చి 15 వ తేదీ నుండి 26 వ తేదీ వరకూ జరుగుతుంది. 1953-54 సంవత్సరానికి సప్లిమెంటరీ డిమాండులను మార్చి 18 వ తేదీన సభలో ప్రతిపాదిస్తారు. దానిపైన మార్చి 22 వ చర్చల సారుకాయి వోటింగు 25 వ తేదీన జరుగుతుంది. 1954-55 బడ్జెటుకు చెందిన అప్రోప్రియేషను బిల్లులను, 1953-54 సంవత్సరానికి చెందిన సప్లిమెంటరీ డిమాండులను మార్చి 27 వ తేదీన ప్రవేశపెడతారు. అప్రోప్రియేషను బిల్లులపై చర్చ, వోటింగు మార్చి 29 వ తేదీన జరుగుతుంది.

బంజరుభూముల బిల్లు

బంజరుభూములను పేదలకు పంచి యివ్వడం విషయమై మంత్రివర్గ ఉప సంఘంవారు చేసిన నిర్ణయాల ఆధారంగా బంజరుభూముల బిల్లు రూపంలో ఈబడ్జెటు సమావేశంలోనే రాకపోవచ్చునని తెలుస్తోంది.

అలాగే కౌలుదారీచట్టం దేవాదాయాల చట్టానికి కొన్ని సవరణలను ప్రతిపాదించేబిల్లు కూడా ఈసమావేశంలో ప్రవేశపెట్టబడుతుందట.

అభివృద్ధిచెందిన, జిల్లాబోర్డు ప్రత్యేక అధికారాల పథకానికి చాలా పొడిగించే బిల్లులను కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది.

హైకోర్టు సమస్య

ప్రత్యేకాంధ్ర హైకోర్టును విశాఖలో నెలకొల్పాలని ప్రభుత్వం ప్రతిపాదించబోయే తీర్మానానికి శ్రీ నడింపల్లి వరదరాజారావుగారు సవరణ తీసుకున్నట్లు ఆయన పత్రికలవారికి తెలియజేశారు.

హైకోర్టును గుంటూరు విజయవాడల్లోగాని, కర్నూలులోగాని నెలకొల్పాలని ఈయన సవరణ ప్రతిపాదిస్తారట.

విశాఖపట్టణంలో హైకోర్టుకంటే కనీసం స్థలాన్నైనా కేటాయించి నిమిత్త ఆంధ్ర ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారిని, ఛీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డిగారిని ప్రభుత్వం నియమించినట్లు తెలుస్తోంది.

జెకోస్లావేకియా చక్కెర మద్రాసుకు దిగుమతి

మద్రాసు, ఫిబ్రవరి 5

జెకోస్లావేకియా సుమారు 8500 టన్నుల చక్కెర వచ్చేవారం మద్రాసు రేవుకు చేరుతుంది.

దక్షిణాదికి కేటాయించిన జెకోస్లావేకియా చక్కెరలో ఏడు వేల టన్నులు గత బుధవారం ఇక్కడకు చేరింది.

భారత ప్రభుత్వం బెర్లిన్‌లో జరిగే ఫిల్మ్ ప్రదర్శనకు పంపుతున్న కిసీయాలో, కిశోర్ సాహు తయారు చేసిన మయూర్ పఖ్ కూడా ఉన్నది.

నజీబ్ ప్రకటనకు మహమ్మదాలీ అసమ్మతి

కరాచీ, ఫిబ్రవరి 5

పాకిస్తాన్‌కు అమెరికా ఇచ్చే సహాయం విషయమై ఈజిప్టు అధ్యక్షుడు నజీబ్ చేశాడని చెప్పబడే ప్రకటనకు తాను ఆశ్చర్యపోతున్నానని పాకిస్తాన్ ప్రధాని మహమ్మదాలీ అన్నాడు.

పాక్ - అమెరికా సంధి ఆరబ్ దేశాలకు ప్రమాదకరమని నజీబ్ అన్నట్లు ఫిబ్రవరి 1 వ తేదీన ఒక వార్త వచ్చింది.

కెయిరోలోని తమ రాయబారిని, నజీబ్ ప్రకటన నిజమో కాదో కనుక్కోవలసిందిగా తాము ఆదేశించామని మహమ్మదాలీ అన్నాడు.

నజీబ్ ప్రకటనవల్ల అమెరికాలో తమ సంప్రతి పులో మార్పు రాబోదని కూడా పాక్ ప్రధానితెలియ జేశాడు.

పాక్-అమెరికా సంప్రతిపులు ఇంకా ప్రాథమిక దశలోనేవున్నవని మహమ్మదాలీ అన్నాడు.

'చంద్రు వికొక నూలు పోగు'

రీ లక్షల నిధికి పైపిస్టు యువకుని పాతిక రూపాయల విరాళం

విజయవాడ, ఫిబ్రవరి 6

ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ 5 లక్షల నిధికి నిన్న యిచ్చిన పిలుపుకు "విశాలాంధ్ర"లో చూసి వెంటనే విజయవాడలో రు65/- జీతంపై పని చేస్తున్న ప్రసాదరావు అనే 19 సం॥ యువకుడు ఎంతో ఉత్సాహంతో రు 25/- విరాళం పంపించాడు. ప్రజల పార్టీ అయిన కమ్యూనిస్టు పార్టీకి విప్లవాభి మానులు ఇలా స్పందించుతూ 5 లక్షల నిధికి తాను ఇచ్చుకర్గిదీ స్వల్పమొత్తమేనని యీ సందర్భంలో ఆయన తెలిపాడు.

సోవియట్ కళాకారులు మద్రాసుకు పయనం

మద్రాసు ఫిబ్రవరి 6

భారతప్రభుత్వ ఆహ్వానంపై మన దేశంలోని ముఖ్యనగరాలలో పర్యటన జరుపుతున్న సోవియట్ కళాకారబృందంవారు కలకత్తానుంచి ఒకప్రత్యేక రైలుపై ఈ నెల 13 వ తేదీ సాయంత్రం మద్రాసు చేరుకొంటారు. వీరింకవరకూ బొంబాయి, ఢిల్లీ, కలకత్తాలలో ప్రదర్శనలిచ్చారు.

ఉత్తరప్రదేశ్ చెఱకు రైతుల సమ్మె

మిల్లులకు చెఱకును సప్లయి చేయడానికి నిరాకరణ

లక్నో, ఫిబ్రవరి 5

ఉత్తర ప్రదేశ్‌లో చెఱకు రైతుల సమ్మె ఫలితంగా రాష్ట్రంలోఉన్న 64 కంచదార మిల్లులలోనూ 58 మిల్లులకు పని లేకుండా పోయింది. రైతులు చెఱకును ఏమాత్రం సరఫరా చేయడానికి సిద్ధపడకపోవడం వల్ల 40 మిల్లులు పూర్తిగా బంద్ కావలసివచ్చింది.

చెఱకు ధరను పెంచవలసిందిగా రైతులు చాలాకాలంగా ఆందోళన చేస్తున్నారు. చివరకు ఉత్తర ప్రదేశ్ చెఱకు రైతుల ఫెడరేషన్ ముగ్గురు సభ్యులతో నియమించిన కార్యాచరణ సంఘం జనవరి 31 వ తేదీనుండి మిల్లులకు చెఱకును సప్లయిచేయరాదని తమ తరఫునచేసిన నిర్ణయాన్ని ఉపసంహరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించడానికి నిర్ణయించింది.

కాని ప్రజాసోషలిస్టుపార్టీ, కిసాన్ సభలు ఆందోళనయందు చేసిన నిర్ణయానికే కట్టుబడి వుండాలని విజ్ఞప్తి చేశాయి. తత్ఫలితంగా కార్యాచరణ సంఘంలో తన సభ్యత్వానికి ప్రజాసోషలిస్టు శాసనసభ్యుడు శ్రీ సింగ్ రాజీనామాకూడా యిచ్చాడు.

కాంగ్రెసుకు ప్రతికూలంగా ఉపాధ్యాయుల ప్రచారం

కేరళ రాష్ట్ర ఎన్నికల్లో నూతన ఘట్టం

తిరువూర్, ఫిబ్రవరి 6

తిరువాన్‌కూర్ - కొచ్చిన్‌లోని ప్రాథమికోపాధ్యాయుల సంఘం ఎన్నికల్లో కాంగ్రెసుకు వ్యతిరేకంగా పనిచేయడానికి నిర్ణయం తీసుకొన్నది. రాష్ట్ర వ్యాపితంగా ఉపాధ్యాయులు ఉద్ధృతరూపంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

రాష్ట్ర మంతటా సభలూ, సమావేశాలు జయపురూ ఉపాధ్యాయుల పట్ల కాంగ్రెసు ప్రభుత్వంచేసిన అపచారాలను సంఘ కార్యకర్తలు వివరించుకున్నారు. కాంగ్రెసును మరల అధికారంలోకి రాకుండాచేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తమ జీతం స్థితిగతులు బాగుపడాలంటే, తమ కష్టాలు తొలగాలంటే ఉపాధ్యాయులంతా సమ్యానిస్టు, ప్రజాసోషలిస్టు అభ్యర్థులకూ, ఉపాధ్యాయ ఉద్యమాన్ని బలపరచుతున్న ఇతర అభ్యర్థులకు మాత్రమే వోటుచేయాలని వారు ప్రచారం చేస్తున్నారు

ఉపాధ్యాయులు కూడా బహిరంగంగా బయటకు వచ్చి కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ తామ పక్షాలకు వోటుచేయమని ప్రజలను కోరడం అన్ని వర్గాలను ఎంతగానో ఉత్సాహపరుస్తోంది.

వాడరేవు వద్ద మహోదయ స్నానాలు

లక్షకుపైగా యాత్రికుల ఆగమనం

చీరాల, ఫిబ్రవరి 6

ఫిబ్రవరి 4 గురువారం ఉదయం, మహోదయ సంకర్భంలో లక్షకుపైగా యాత్రికులు వాడరేవు వద్దనున్న సముద్రంలో స్నానాలు చేసారు.

వర్గరహిత ధనస్వామ్యం

శ్రీ శ్రీ

హా హ్హా హ్హా హ్హా హ్హా!
ఎప్పుడూ నేనింత విరగబడి నవ్వలేదు.
హ్హా హ్హా హ్హా హ్హా!
వర్గరహిత ధనస్వామ్యం.
పెద్దపులి ఆవుని చంపడంమానేసి
పాలుతాగడం ప్రారంభించింది.
ఇదే అహింసా విజయం.
ఇదొక్క అమెరికాలోనే సాధ్యం
అని నమ్ముతుండట
అమాయక భారతదేశం!
అక్కయ్యా! తెలుగుస్వతంత్రా!
ఎక్కడ సంపాదించావమ్మా
ఈ అమూల్య సత్యాన్ని?
భేష్! భేష్! భేష్! భేష్! భేష్!
గుమ్మం పట్టలేని
గోలకొండ అమెరికాయలు!
బాగా వినండయ్యా ఈ
బాబా సువార్త.
సామ్యవాదం తప్పు.
మార్క్సు శుద్ధతప్పు.
లెనిన్‌తప్పు. స్టాలిన్ తప్పు!
ఇన్నాళ్లూ వీళ్ల బోధనలు నమ్మి
ఎంత మోసపోయాను!
అమెరికాలో వర్గాల్లేవు.
ఇండియాలో వర్ణాలుండవు.
అంతమంది ధనవంతులే!
ఎంత సుందర స్వప్నం!
ఈ ఊహ ఖరీదు ఎన్ని డాలర్లు?

* * * * *

కాని ఇంతట్లోనే ఇదేం స్వప్నభంగం?
అమెరికాలో ఆర్థిక మాంద్యం
ప్రారంభమయిందంటాడేమిటి బట్లర్?
వాడెవడో కమ్యూనిస్టు
దుర్మార్గుడు కాబోలు?
కాదయ్యా సాక్షాత్తూ బ్రిటిష్
కన్సర్వేటివ్ ఖజానా మంత్రి.

జర్మన్ ఎన్నికల వ్యవహారాలను జర్మన్ ప్రజలకే వదలాలి

బెర్లిన్ సమావేశంలో సోవియట్ ప్రతిపాదన

పశ్చిమ రాజ్య మంత్రుల నిరాకరణ

బెర్లిన్, ఫిబ్రవరి 5

తాత్కాలిక అఖిల జర్మనీ ప్రభుత్వాన్ని స్థాపించి దాని ఆధ్వర్యాన అఖిల జర్మనీ ఎన్నికలను జరిపించాలనీ, ఆ ఎన్నికలలో విదేశాలజోక్యం ఏమీ ఉండకూడదనీ, మాలాటావ్ నిన్న ప్రతిపాదించాడు. దానిని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు విదేశాంగ మంత్రులు ముగ్గురూ నేడు నిరాకరించారు. పశ్చిమ జర్మనీపై సోవియటు పెత్తనానికి ఆ ప్రతిపాదన దారి తీయగలదని వారు వ్యాఖ్యానించారు.

జర్మనీలో నిజమైన స్వేచ్ఛా ఎన్నికలు జరగడం అంటే సోవియటుకు భయమనీ, అందుకే మాలాటావ్ ఆ ప్రతిపాదన చేశాడనీ, ఈ విధ కాలంగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశంలో అమెరికా మంత్రి డల్లెస్ వాదించాడు.

సోవియట్ ప్రతిపాదన పూర్తి పాఠం

నిన్నటిసమావేశంలో మాలాటావ్ చేసిన ప్రతిపాదన పూర్తిపాఠం ఇలా వుంది :

"జర్మనీ విభక్త పరిస్థితిని అంతమొందించవలసిన అవసరతను గుర్తించి, ప్రజాతంత్ర శాంతియుత మార్గాలపై జర్మనీ ఏకీకరణకు జరిగిన అగ్రరాజ్యాల ఒడంబడికలకు అనుగుణంగా, సోవియట్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు ప్రభుత్వాలు ఈ దిగువ నిర్ణయాలు చేస్తున్నాయి :

"1. తూర్పు, పశ్చిమ జర్మనీ ప్రభుత్వాలు తాత్కాలిక అఖిల జర్మనీ ప్రభుత్వాన్ని ఒక జాతిని ఎన్నుకోవడం తమ కర్తవ్యం. ఈ ప్రభుత్వంలో ప్రజాతంత్ర సంస్థలకు విస్తృతప్రాతినిధ్యం కలుగుతుంది.

"ఇప్పటికున్న తూర్పు, పశ్చిమ జర్మన్ ప్రభుత్వాలను తొలగించి, వాటి స్థానంలో తాత్కాలిక అఖిలజర్మన్ ప్రభుత్వాన్ని ఆమోదించే తేదీ ఇప్పట్లో అయినా ఇబ్బందులేదు, దానితోపాటు, ఆ రెండు ప్రభుత్వాలనూ కొంతకాలం వరకు ఉండనిచ్చును.

"2. అఖిల జర్మనీ ఎన్నికలకు కాలమిన ఉన్నతాధికారిని సాగించడమూ, ఆ ఎన్నికలను జరిపించడమూ తాత్కాలిక అఖిల జర్మనీ ప్రభుత్వపు ప్రధాన కర్తవ్యంగా ఉంటుంది.

(అ) అందుకు తాత్కాలిక ప్రభుత్వం, అఖిల జర్మనీ ఎన్నికలను ప్రజాతంత్ర యుతంగా సాగించగల ఎన్నికల చట్టాన్ని తయారుచేస్తుంది ఎన్నికలలో ప్రజాతంత్ర సంస్థలన్నీ స్వేచ్ఛగా పాల్గొనేందుకూ, ఓటర్లపై గుత్తపెట్టుబడిదారీ సంస్థల ఒత్తిడికి ఏమాత్రమూ అవకాశం ఇవ్వకుండా ఎన్నికలు నిజంగా స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో జరిగేందుకూ, ఆ ఎన్నికల చట్టం పూర్తి హామీలు ఇస్తుంది.

(ఆ) అవసరమనుకుంటే తాత్కాలిక ప్రభుత్వం, జర్మనీ దేశమంతటా ప్రజాతంత్ర యుతమైన ఎన్నికలు జరుపుతుంది. ఈ ఎన్నికల ఫలితంగా జర్మన్ ప్రజలు, విశేష ప్రభుత్వాల జోక్యం ఏమాత్రమూ లేకుండా, తమ ప్రజాతంత్ర జర్మనీ సామాజిక వ్యవస్థనూ, రాజ్యాంగ నిర్మాణాన్నీ స్వేచ్ఛగా నిర్ణయించుకుంటారు. వాటి ప్రాతిపదికపైనే అఖిలజర్మన్ ప్రభుత్వం ఏర్పడాలి.

నూతన ప్రభుత్వ కర్తవ్యాలు

"3 అనంతరం ఏర్పడే తాత్కాలిక అఖిల జర్మనీ ప్రభుత్వం ఈ దిగువ కర్తవ్యాలను నిర్వహిస్తుంది:

(అ) జాతి సంధి సాయిదానాన్ని తయారుచేయడంలోనూ, అంతర్జాతీయ సంస్థలలోనూ జర్మనీ దేశానికి ప్రాతిధ్యం వహించాలి.

(ఆ) హిట్లరు జర్మనీపై యుద్ధంలో పాల్గొన్న ఏ దేశానికీ వ్యతిరేకంగా జరిగే ఏ కూటమిలోనూ, ఏ పైనికి ఒడంబడికలోనూ జర్మనీ పాల్గొనకుండా చూడాలి.

(ఇ) జర్మన్ ప్రజల పౌరహక్కులకు సంబంధించిన విషయాలను పరిష్కరిస్తుంది.

(మిగతా 8 వ పేజీలో)

ఆగ్నేయ ఆసియా ప్రధానులసభ రాజకీయాలను చర్చించదట

ఆర్థిక విషయాలుతప్ప సైనిక చర్చలేవీ రావని పాక్ విదేశాంగ మంత్రి ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 5

కొలంబోలో జరిగే ఆగ్నేయ ఆసియా ప్రధానుల సభలో సైనికసంధిని గురించిన సమస్య ఏదీ చర్చించబోవడం లేదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి జఫ్రుల్లాఖాన్ నేడు తెలియజేశాడు.

ఇక ఇంటర్వ్యూలో జఫ్రుల్లాఖాన్ ఇంకా ఇలా అన్నాడు.

"ఆగ్నేయ ఆసియాప్రధానులసభ ఈ దేశాలన్నింటికీ సమిష్టిగా సంబంధించిన విషయాలు మాత్రమే చర్చించుతుంది ఇది ఇప్పటికోస్థితి సభ మాత్రమే. వాణిజ్య మార్పిడీ, పారిశ్రామిక సహకారంలాంటి ఆర్థిక సమస్యలనుమాత్రమే ఈ సభ చర్చించుతుందని నా అభిప్రాయం."

రాజకీయసమస్యను చర్చించుతారా? అని ప్రశ్నించగా జఫ్రుల్లాఖాన్ ఇలా అన్నాడు :

"ఈ సభలో పాల్గొంటున్న అయిదు దేశాలకు సమిష్టిగా సంబంధించిన రాజకీయ సమస్య ఇంటూ ఏదీ లేదని నా అభిప్రాయం"

మరో ప్రశ్నకు నవాబు చెబుతూ పైకమంధిని గురించినగాని, సమిష్టి రక్షణ సభలను గురించినగాని చర్చించడం లేదని ఖచ్చితంగా జఫ్రుల్లాఖాన్ జవాబు చెప్పాడు

ఆసియా దేశాలలో ఒక కూటమి కూటమిని నిర్మించుతారా అని ప్రశ్నించగా ఆయన ఇలా జవాబిచ్చాడు.

"ఈ అయిదు దేశాలు ఒక కూటమిగాని, కూటమియొక్క బీజాన్నిగాని ఏర్పరచలేవు. అవి కోరుకున్నా అలా చేయలేవు. ఈ ప్రదేశాలు చాలా విభిన్నమైన ఆర్థికంగా వెనుకబడివున్నాయి. ఇవన్నీ కూటమిగా ఏర్పడవలసిన అంతర్జాతీయ సమస్య లేదీ లేవు అలాంటి బిక్కతాలేదు. ఈ దేశాలన్నీ అంగీకరించిన విషయం ఒకటి వుంది. అవి కలసి విభిన్నాన్ని వ్యతిరేకించడం, ప్రపంచంలో అన్నిదేశాలకు స్వపరిపాలన కావాలనడం.

"ఆర్థిక విషయాలలో తమ ప్రజల జీవన స్థాయిని పెంచాలని ఈదేశాలు అభిప్రాయపడుతున్నాయి. పైన చెప్పిన విషయంలో ఐ. రా. స. లో ఈ దేశాలు సహకరించుకుంటూనే వున్నాయి. ఇక ఆర్థిక విషయంలో కొలంబో చర్చలలో విజయం సాధించవచ్చు. అయితే ఇందువల్ల ఒకకూటమిని నిర్మించవలసిన అవసరంలేదు. అలా ఏర్పడడం హానికరం కూడా.

"పాకిస్తాన్ అలాంటి కూటమిలో చేరబోదు, ఇతర దేశాలకు కూడా అలాంటి సలహాచేయవు దని అనుకోవడం."

పాకిస్తాన్, బర్మా, భారతదేశం, సింహళం, ఇండోనేషియాలు కొలంబోలో ఈ చర్చలలో పాల్గొనే సమస్యయే లేదని జఫ్రుల్లాఖాన్ తెలియజేశాడు.

ఆసియా ప్రధానుల సభ పాకిస్తాన్ పాల్గొనరాదట

కరాచీ, ఫిబ్రవరి 5

కొలంబోలో జరగనున్న ఆసియా ప్రధానుల సభలో పాకిస్తాన్ పాల్గొనుతున్నందుకు ఆందోళన తెలియజేస్తూ "ముస్లిమ్ ప్రజాసంఘం" అనే సంస్థ కార్యనిర్వాహకవర్గం తీర్మానించింది కొలంబో సభలో భారతదేశ నాయకత్వాన్ని ఏర్పరచడానికి ప్రయత్నం జరుగుతోంది కాబట్టి పాకిస్తాన్ ఇందులో పాల్గొనరాదనీ, పాకిస్తాన్ అభిమానులు, ఇస్లామ్ ప్రజలు జరుగుతున్నదేమిటో కన్నిలిచే సమీక్షించి దేని చేతుకోగలదని ఇది తీర్మానించింది.

వాడరేవు వద్ద మహోదయ స్నానాలు

లక్షకుపైగా యాత్రికుల ఆగమనం

చీరాల, ఫిబ్రవరి 6

ఫిబ్రవరి 4 గురువారం ఉదయం, మహోదయ సంకర్భంలో లక్షకుపైగా యాత్రికులు వాడరేవు వద్దనున్న సముద్రంలో స్నానాలు చేసారు.

ఆంధ్ర ప్రభుత్వ నిర్బంధ ధాన్యసేకరణ విధానం

వివరిస్తూ గెజెటు ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 6

ఆంధ్ర ప్రభుత్వంవారు నిర్బంధ ధాన్యసేకరణకు నేడొక ఉత్తర్వును జారీచేశారు. ఈ ఉత్తర్వుతో ఆంధ్ర ప్రభుత్వ అసాధారణ గెజెటు నేడు వెలువడింది.

మిగిలిన జిల్లాలైన ఉభయ గోదావరులు, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో ఇది ఎకరాలపైబడ్డ ఆసామందరి దగ్గరనుంచి ఎకరానికి రెండు బస్తాల చొప్పున ధాన్యం సేకరించబడుతుంది.

ఒక్క నెల్లూరు జిల్లాలో తప్ప మిగతా జిల్లాలకు జిల్లాలలోనూ మొత్తపరిమాణం ధాన్యం ఇస్తా లేకుండారు. 19.1-6 లు. నెల్లూరు జిల్లాలో లు. 19 8-9 లు. రెండవ రకం బియ్యం జిల్లాలలోనుకూడాయా 19 0-8 లు.

లేవి కాల్లిచదువనివారు కోతలు అనుకూలత ప్రభుత్వానికి గర్హనీయమైనదిగా అత్యగిరచనికి ఎవరూ లేకుండా ధాన్యాన్ని బియ్యాన్ని అమ్ముకోవడం.

శిస్తు రెమిషను యిచ్చిన ప్రదేశాలకు ఈ ఉత్తర్వు వర్తించదు.

ఆయా జిల్లాల కలెక్టర్లు నిర్ణయించి తేదీలలోగా లెవీకోటాను ప్రభుత్వానికి అప్పగించవలసివుంటుంది. ఈ పుత్తర్వు తూర్పు తీరంలో తాలూకాలకు వర్తిస్తుంది.

తూర్పు గోదావరి

కాకినాడ, అమలాపురం, రాజోలు, పిఠాపురం, రామచంద్రపురం తాలూకాలు.

పశ్చిమ గోదావరి

తణుకు, భీమవరం, నరసాపురం తాలూకాలు, ఏలూరు తాలూకాలో పద్నాలుగు గ్రామాలు, తాడేపల్లిగూడెంలో 90 గ్రామాలు.

గుంటూరు

బాపట్ల, రేపల్లె తాలూకాలు, నరసరావుపేట తాలూకాలో పాలపట్ల, నూనూరు, యాజలి గ్రామాలు - మరో నరసరావుపేట గ్రామాలు, బంగారుపాలెం తాలూకాలో ఒక గ్రామం.

కృష్ణా జిల్లా

గుడివాడ, బందరు, కైకలూరు,

(మిగతా 8 వ పేజీలో)